ఉద్యోగులపై దాడికి ఖండన

భద్రాచలం: దాడికి నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

భద్రాచలం, నవంబర్ 11: వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్లలో ఫార్మా కంపెనీ ఏర్పాటు నిమిత్తం ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లిన కలెక్టర్ ప్రతీక్ జైన్, కొడంగల్ డెవలప్‌మెంట్ ప్రత్యేక అధికారి వెంకటరెడ్డి ఇతర ఉద్యోగులపై దాడి చేయడాన్ని తహసీల్దార్ కార్యాలయ ఉద్యోగులు సోమవారం ఖండించారు. ఈ మేరకు భద్రాచలంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. నర్సింహారావు, బిక్కులాల్, గోపాలకృష్ణ, చిరంజీవి, ఉష, ఈటీఎఫ్ రాజా, కనకరాజు పాల్గొన్నారు.

బూర్గంపహాడ్..

బూర్గంపహాడ్: నిరసన తెలుపుతున్న రెవెన్యూ ఉద్యోగులు

బూర్గంపహాడ్, నవంబర్ 11: ఉద్యోగులపై అమానుషంగా దాడి చేయడాన్ని ఖండిస్తూ బూర్గంపహాడ్ మండల రెవెన్యూ ఉద్యోగులు సోమవారం రాత్రి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ముజాహిద్ మాట్లాడుతూ.. ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లిన కలెక్టర్, ఉద్యోగులపై దాడిచేసి విధ్వంసం సృష్టించి గాయపర్చిన విధానం సరికాదన్నారు. కార్యక్రమంలో డీటీ రాంనరేశ్, రెవెన్యూ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

రావులపల్లికి పరామర్శ

రాంప్రసాద్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ తాతా మధు

భద్రాచలం, నవంబర్ 11: భద్రాచలం నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకుడు రావులపల్లి రాంప్రసాద్ ప్రమాదవశాత్తు కిందపడడంతో మోచేతికి తీవ్ర గాయమైంది. ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న రాంప్రసాద్‌ను సోమవారం బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధు పరామర్శించారు. ఆయన వెంట మానే రామకృష్ణ, ఆకోజు సునీల్‌కుమార్, రేపాక పూర్ణచందర్‌రావు, బిక్కసాని శ్రీనివాసరావు, వల్లూరిపల్లి వంశీకృష్ణ, కామిరెడ్డి రామకొండారెడ్డి, కోలా రాజు, ఐనాల రామకృష్ణ, దానియేలు, ప్రదీప్, శివ, యువరాజ్, అంబటిక్రర కృష్ణ, రమేశ్ ఉన్నారు.

సింగరేణి ఇల్లెందు ఓఎస్‌డీగా కృష్ణయ్య

ఓఎస్డీ కృష్ణయ్యను సన్మానిస్తున్న జీఎం జాన్ ఆనంద్

ఇల్లెందు రూరల్, నవంబర్ 11: సింగరేణి ఇల్లెందు ఏరియా ఓఎస్‌డీగా ఈసం కృష్ణయ్య సోమవారం విధుల్లో చేరారు. ఆయనను జీఎం జాన్ ఆనంద్ తన కార్యాలయంలో శాలువా కప్పి సత్కరించారు. ఎస్ వోటు జీఎం బొల్లం వెంకటేశ్వర్లు, అధికారులు గిరిధర్ రావు, నర్సింహరాజు, కృష్ణ మోహన్, గోవిందరావు, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఏలూరి శ్రీనివాస్‌కు సన్మానం

కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబర్ 11 : కొత్తగూడెం ఫారెస్టు డివిజనల్ అధికారి కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన జిల్లా టీజీవో కార్యవర్గ ఎన్నికకు ముఖ్య అతిథిగా వచ్చిన టీజీవో రాష్ట్ర అధ్యక్షుడు, టీజీఈజేఏసీ సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస్‌ను సత్కరించారు. టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు అమరనేని రామారావు ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. నూతనంగా ఎన్నికైన టీజీవో జిల్లా అధ్యక్షుడు సంగం వెంకట పుల్లయ్య, కార్యదర్శి మహేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీఎన్‌జీవో జిల్లా కార్యదర్శి కంచర్ల సాయి భార్గవ్ చైతన్య, రాష్ట్ర కార్యదర్శి వీరబాబు, సోమయ్య, రామనర్సయ్య, విజయలక్ష్మి, ఉషా నందిని, రితీష్, డ్రైవర్స్ సంఘం జిల్లా అధ్యక్షుడు వనమా శ్రీనివాస్ పాల్గొన్నారు.

సీఐటీయూ తరగతులు ప్రారంభం

అశ్వారావుపేట టౌన్, నవంబర్ 11: సీఐటీయూ మండల స్థాయి రాజకీయ తరగతులను స్థానిక శ్రీ సత్యసాయి కల్యాణ మండపంలో రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొక్కెరపాటి పుల్లయ్య, నాయకుడు బం డారు రమేష్ సోమవారం ప్రారంభించారు. నాయకులు పిట్టల అర్జున్, డి.వీరన్న, కె.సత్య, ధనలక్ష్మి, భూక్యా రమేశ్, హేమలత పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ వార్షికోత్సవం

అశ్వారావుపేట, నవంబర్ 11: యూనిన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్థానిక బ్రాంచిలో వార్షికోత్సవాన్ని డిప్యూటీ బ్రాంచ్ మేనేజర్ నాగరాజు సోమవారం నిర్వహించారు. కేక్ కట్ చేసి ఖాతాదారులకు పంపిణీ చేశారు. బ్యాంక్ ఉద్యోగులు శ్రీధర్, రంజిత్ బాబు, హారిక, మాధవి, సతీష్, జరీనా, సునీత తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధిత కుటుంబాలకు సహాయం

బాధితులకు వితరణ చేస్తున్న ఎమ్మెల్యే తెల్లం

దుమ్ముగూడెం, నవంబర్ 11: మండలంలోని లచ్చిగూడెం గ్రామంలో మిడియం రాజేశ్, మిడియం సవిత ఇళ్లు విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో దగ్ధం కావడంతో నిరాశ్రయులయ్యారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఇండియన్ రెడ్‌క్రాస్ బాధ్యులతో కలిసి బాధిత కుటుంబాలను సోమవారం పరామర్శించారు. అనంతరం రెడ్‌క్రాస్ సహకారంతో ఇంటి సామగ్రి, నిత్యావసర సరుకులు, కొంత నగదు అందజేశారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు వెంకటరెడ్డి, సూర్యనారాయణ, నాగేశ్వరరావు, ఎస్సై వెంకటప్పయ్య, బాధితులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

విద్యావ్యవస్థను తీర్చిదిద్దిన వ్యక్తి అబుల్ కలాం

కొత్తగూడెం: అబుల్ కలాం చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న కలెక్టర్ జితేష్ వి పాటిల్, పాల్వంచ: మొక్కలు నాటుతున్న డీఈవో

భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 11 (నమస్తే తెలంగాణ) : భారతరత్న పురస్కార గ్రహీత, కేంద్ర తొలి విద్యాశాఖ మంత్రి అబుల్ కలాం ఆజాద్ 136వ జయంతి వేడుకలను జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో సోమవారం ఐడీవోసీ కార్యాలయంలో నిర్వహించారు. కలెక్టర్ జితేష్ వి పాటిల్ పాల్గొని ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దేశ విద్యా వ్యవస్థను తీర్చిదిద్దిన వ్యక్తి, పరిపాలన దక్షకుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని అన్నారు. 11 ఏళ్లు విద్యాశాఖ మంత్రిగా ఆజాద్ ఎనలేని సేవలు అందించి జాతీయ విద్యావిధానం అమలు చేశారన్నారు. ఆయన చేసిన సేవలను గుర్తింపుగా ఏటా 11వ తేదీన జాతీయ విద్యాదినోత్సవం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న మైనార్టీ వర్గాల్లో మౌలానా అబుల్ కలాం ఆజాద్ అగ్రస్థానంలో నిలిచారన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విద్యాచందన, జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి సంజీవరావు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పాల్వంచలో..

పాల్వంచ, నవంబర్ 11 : మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా సోమవారం జాతీయ విద్యా దినోత్సవాన్ని నిర్వహించారు. డీఈవో వెంకటేశ్వరచారి పాల్గొని కొమ్ముగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటారు. పాఠశాలకు దాతలు విరాళం ఇచ్చిన పాఠశాల బోర్డును డీఈవో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అబుల్ కలాం ఆజాద్ భారత స్వాతంత్ర్యం కోసం పరితపించిన వ్యక్తి అని, సాహిత్యం, విద్యా వికాసాల కోసం కృషిచేశారని కొనియాడారు. హెచ్ఎం మాధవరావు, గ్రామ పెద్దలు మచ్చా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కేటీపీఎస్‌లో నిలిచిన విద్యుత్ ఉత్పత్తి

పాల్వంచ, నవంబర్ 11 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలోని కేటీపీఎస్ ఐదో దశ పదో యూనిట్‌లో సోమవారం రాత్రి విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయింది. యూనిట్‌లోని బాయిలర్ ట్యూబ్స్ లీక్ కావడంతో 250 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది. దీంతో వెంటనే అప్రమత్తమైన ఇంజినీర్లు బాయిలర్‌లో టెంపరేచర్ తగ్గిన తర్వాత ట్యూబ్ లీకేజీల మరమ్మతు పనుల్లో నిమగ్నమయ్యారు. దీనిపై సీఈని వివరణ కోరగా.. యూనిట్‌లో మరమ్మతులు చేపట్టి తిరిగి విద్యుత్ ఉత్పత్తి చేపడుతామని వివరించారు.

ఓసీ చెక్‌పోస్టుల తనిఖీ

ఇల్లెందు రూరల్, నవంబర్ 11: సింగరేణి ఇల్లెందు ఏరియాలోని కోయగూడెం, జేకే ఓసీ చెక్ పోస్టులను సెక్యూరిటీ జీఎం చందా లక్ష్మీనారాయణ సోమవారం తనిఖీ చేశారు. వీటీఎస్‌లోని సెక్యూరిటీపరమైన రికార్డులను పరిశీలించారు. సెక్యూరిటీ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఓఎస్‌డీ కృష్ణయ్య, అధికారులు జీవీ మోహన్ రావు, రామదాసు, అంజిరెడ్డి పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

అశ్వారావుపేట, నవంబర్ 11: మండలంలోని అనంతారం సమీపంలో వాగు నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను ఎస్సై యయాతి రాజు సోమవారం పట్టుకుని సీజ్ చేశారు. దానిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి

బూర్గంపహాడ్: మోరంపల్లిబంజర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

బూర్గంపహాడ్, నవంబర్ 11: రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం ఆయన మోరంపల్లిబంజర్‌లో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. అనంతరం మండలంలో లబ్దిదారులకు రూ.8లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. తాతారావు, సయ్యద్ ఖుర్షీద్, త్రినాథరావు, ముజాహిద్, జమలారెడ్డి, బిక్కసాని శ్రీనివాసరావు, ప్రసాద్, శంకర్, సునీల్‌శర్మ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

మణుగూరు టౌన్, నవంబర్ 11: మణుగూరు రామానుజవరం పంచాయతీలోని భగత్‌సింగ్ క్రీడా మైదానం వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సోమవారం ప్రారంభించారు. భగత్‌సింగ్ క్రీడా మైదానానికి వ్యాయామ శాఖ బిల్డింగ్, వ్యాయామ సామగ్రికి నిధులు మంజూరు చేయాలని గ్రామస్తులు, క్రీడాకారులు ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బొల్లోజు అయోధ్య, తహసీల్దార్ కుర్రి నాగేశ్వరరావు, ఎంపీడీవో, ఏడీ, సొసైటీ సభ్యులు, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

'రోడ్డు నిర్మించకపోతే లారీలను అడ్డుకుంటాం'

టేకులపల్లి, నవంలబర్ 11: మండలంలోని దాస్ తండా, రేగుల తండా గ్రామాల వద్ద రహదారి నిర్మాణ పనులు త్వరగా పూర్తయ్యేలా సింగరేణి యాజమాన్యం చొరవ చూపాలని సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు ధారావత్ సురేష్ డిమాండ్ చేశారు. ఆయన సోమవారం టేకులపల్లిలో సేన సమావేశంలో మాట్లాడారు. కోయగూడెం ఓసీ నుంచి బొగ్గు లారీలు, టిప్పర్లు దాస్ తండా, రేగుల తండా మీదుగా వెళ్తున్నాయని అన్నారు. రోడ్డు నిర్మాణం పూర్తికాకపోవడంతో దుమ్ము, ధూళి అంతా ఇళ్లలోకి వెళ్తున్నదని, ఈ రెండు గ్రామాల ప్రజలు అనారోగ్యంబారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సింగరేణి యాజమాన్యం వెంటనే చొరవ తీసుకొని రోడ్డు పనులను త్వరగా పూర్తిచేయకపోతే సింగరేణి లారీలను, టిప్పర్లను అడ్డుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు లావుడ్యా వెంకటేష్, బానోత్ నాగరాజు, బాదావత్ సురేష్, జర్పుల లాలు, బోడ శేకర్ తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీలో గౌడలకు ఎస్టీ సర్టిఫికెట్లు ఇవ్వాలి

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న గౌడ కులస్తులు

కొత్తగూడెం అర్బన్, నవంబర్ 11 : ఏజెన్సీలో ఉన్న గౌడ కులస్తులందరికీ ఎస్టీ సర్టిఫికెట్లు ఇవ్వాలని గౌడసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. ఏజెన్సీలో నివసిస్తున్న గౌడలకు ఎస్టీ కుల సర్టిఫికెట్ ఇవ్వాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నరాటి ప్రసాద్ డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందించారు. కార్యక్రమంలో కాసుల శ్రీనివాస్, రాజుగౌడ్, రావుల సోమయ్య, కొండం వెంకన్న, బొర్రా వెంకటేశ్వర్లు, రేసు ఎల్లయ్య, ఉదయ్, వెంకన్న, రాంబాబు, శ్రీను, పుల్లయ్య, సైదులు పాల్గొన్నారు.

తొలి బయోమైనింగ్ కేంద్రం ప్రారంభం

ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

ఇల్లెందు, నవంబర్ 11: స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా ఇల్లెందు మున్సిపాలిటీ పరిధిలో జిల్లాలోనే తొలి బయో మైనింగ్ కేంద్రాన్ని ఎమ్మెల్యే కోరం కనకయ్య సోమవారం ప్రారంభించారు. డంపింగ్ యార్డ్‌లోని చెత్తను రీసైక్లింగ్ చేసి, ఎరువును సేకరించడమే బయోమైనింగ్. ఎమ్మెల్యే కనకయ్య మాట్లాడుతూ.. బయో మైనింగ్ కేంద్రం ద్వారా అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు. మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, కమిషనర్ శ్రీకాంత్, డీఈ నవీన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 14న మోటర్ సైకిల్ ర్యాలీ

మణుగూరు టౌన్, నవంబర్ 11: ఈ నెల 14వ తేదీన మణుగూరు మండల ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశామని జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు రేగా కాంతారావు సోమవారం తెలిపారు. ఈ ర్యాలీ తెలంగాణ భవన్ మణుగూరు నుంచి ప్రారంభమై సురక్షా బస్టాండ్ మీదుగా సాయిబాబా గుడి వరకు, అక్కడి నుంచి తిరిగి పద్మశాలి భవన్ వరకు మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మండల సమావేశానికి ముందుగా తెలంగాణ తల్లి, బాబా సాహెబ్ అంబేద్కర్, కుమ్రం భీం, కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాలకు పూలమాల వేసి వేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి ఉద్యమకారులు, ముఖ్య కార్యకర్తలు, నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.

వచ్చే నెలలో సీపీఐ శత వార్షికోత్సవాలు

ఇల్లెందు, నవంబర్ 11: సీపీఐ ఆవిర్భవించి డిసెంబర్ 26 నాటికి వందేళ్లు పూర్తవుతాయని ఆ పార్టీ రాష్ట్ర సమితి సభ్యుడు కె.సారయ్య చెప్పారు. ఆ పార్టీ ఇల్లెందు పట్టణ సమితి సమావేశం బొల్లి కొమరయ్య అధ్యక్షతన సోమవారం జరిగింది. సారయ్య మాట్లాడుతూ.. సీపీఐ శత వార్షికోత్సవాలను నిర్వహించాలన్నారు. నాయకులు ఎండి.నజీర్ అహ్మద్, బంధం నాగయ్య, శ్రీనివాసరావు, రాజారాం, రవీందర్ పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఇల్లు దగ్ధం

అశ్వారావుపేట, నవంబర్ 11: విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైంది. మండలంలోని ఆసుపాక గ్రామస్తుడు పింగుల రాము, కుటుంబీకులు సోమవారం వ్యవసాయ కూలీ పనులకు వెళ్లారు. మధ్యాహ్న సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇంటికి మంటలు అంటుకున్నాయి. వాటిని ఆర్పేందుకు స్థానికులు యత్నించారు. అగ్నిమాపక సిబ్బంది వచ్చేసరికి ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. నష్టం విలువత సుమారు రూ.2 లక్షలు ఉంటుందని బాధితుడు రాము తెలిపారు.

కులగణన సర్వే పారదర్శకంగా జరగాలి

చండ్రుగొండ: సర్వేను పరిశీలిస్తున్న జడ్పీ సీఈవో చంద్రశేఖర్

బూర్గంపహాడ్, నవంబర్ 11: కులగణన సర్వే అధికారులు, సర్వే సిబ్బందితో పారదర్శకంగా జరగాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండల పర్యటనకు వచ్చిన ఆయన మోరంపల్లిబంజర్‌లో ఆగి సర్వే చేస్తున్న అధికారుల వద్దకు వెళ్లి కులగణన సర్వేను పరిశీలించారు. ప్రజలు సర్వేకు వచ్చిన అధికారులకు సహకరించాలని కోరారు. తహసీల్దార్ ముజాహిద్, ఎంపీడీవో జమలా రెడ్డి, ఎంపీవో సునీల్‌శర్మ, నాయకులు పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, కైపు లక్ష్మినారాయణరెడ్డి, కైపు శ్రీనివాసరెడ్డి ఉన్నారు.

సమగ్ర కుటుంబ సర్వే పరిశీలన

చండ్రుగొండ, నవంబర్ 11: చండ్రుగొండ పంచాయతీలో సమగ్ర కుటుంబ సర్వేను జడ్పీ సీఈవో చంద్రశేఖర్ సోమవారం పరిశీలించారు. సర్వేలో తప్పులు దొర్లకుండా ఎన్యూమరేటర్లు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి ఇంటినీ సర్వే చేయాలన్నారు. తప్పులు దొర్లితే ఎన్యూమరేటర్లదే బాధ్యతని హెచ్చరించారు. సర్వే పకడ్బందీగా జరిగేలా చూడాల్సిన బాధ్యత సూపర్‌వైజర్లపై ఉందన్నారు. ఎంపీడీవో అశోక్, తహసీల్దార్ సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్త మృతికి సంతాపం

నివాళి అర్పిస్తున్న నాయకులు

మణుగూరు టౌన్, నవంబర్ 11: మణుగూరు మండలం లంకమల్లారం పంచాయతీకి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త తనకం తిరుపతమ్మ అకస్మాత్తుగా మృతిచెందింది. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ఆమె మృతదేహాన్ని సందర్శించి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. ఆయన వెంట కుర్రి నాగేశ్వరరావు, బొలిశెట్టి నవీన్, కుంట లక్ష్మణ్, వట్టం రాంబాబు, ఖమ్మంపాటి శ్రీను తదితరులు ఉన్నారు.

ఆసుపత్రిలో పండ్లు పంపిణీ

పాల్వంచ, నవంబర్ 11 : దేశ తొలి విద్యాశాఖా మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా మైనార్టీ యువత సమూహం ఆధ్వర్యంలో సోమవారం పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మైనార్టీ యూత్ కమిటీ, ఇట్టెహాద్ కమిటీ సభ్యులు ఖలీం, మజీద్, ఖురేషి, ఖాజా మాజహర్, ఇర్ఫాన్, రెహ్మాన్, రషీద్, కరీం, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

భద్రాద్రి రామయ్యకు ముత్తంగి అలంకరణ

కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

భద్రాచలం, నవంబర్ 11: భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి దేవస్థానంలో సోమవారం అంతరాలయంలోని మూలవరులకు హైదరాబాద్‌కు చెందిన భక్తులు రూ.30 లక్షలతో తయారు చేయించి సమర్పించిన ముత్యాలు పొదిగిన ప్రత్యేక గొడుగులను అర్చకులు స్వామివారికి ధరింపచేశారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, అరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు నిర్వహించారు. అనంతరం బేడా మండపంలో స్వామివారికి నిత్య కల్యాణాన్ని జరిపారు.

శ్రీసీతారామచంద్రస్వామిని దర్శించుకున్న డీజీపీ

రామయ్య సన్నిధిలో డీజీపీ, పోలీసు అధికారులు

బూర్గంపహాడ్, నవంబర్11: భద్రాచలం సీతారామచంద్రస్వామిని రాష్ట్ర డీజీపీ జితేందర్ అధికారుల బృందంతో సోమవారం రాత్రి దర్శించుకున్నారు. తొలుత అర్చకులు వారికి స్వాగతం పలికారు. అనంతరం డీజీపీ గర్భగుడిలో స్వామికి పూజలు నిర్వహించారు. అర్చకులు డీజీపీ, పోలీసు ఉన్నతాధికారులకు శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయంలోని ఉప ఆలయాలు శ్రీలక్ష్మీతాయారు, అభయాంజనేయస్వామిని దర్శించుకుని పూజలు చేశారు.

విద్యతోనే ఉన్నత స్థాయికి

ఇల్లెందు/ఇల్లెందు రూరల్, నవంబర్ 11: విద్యార్థులు విద్యతోనే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. ఇల్లెందులోగల తెలంగాణ మైనారిటీ స్కూల్/కాలేజీలో సోమవారం మైనారిటీ దినోత్సవంలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో బాగా చదవడం ద్వారా తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని కోరారు. వివిధ పోటీల విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, కౌన్సిలర్ రవీందర్, జిల్లా అకడవిక్ కో ఆర్డినెటర్ ఆఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

పినపాక, నవంబర్ 11: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఎంఈవో నాగయ్య అన్నారు. ఆయన సోమవారం సెయింట్ మేరీస్ పాఠశాలలో నిర్వహించిన క్రీడా పోటీలను ప్రారంభించి అనంతరం మాట్లాడారు. విద్యార్థులు విద్యాసంస్థలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రెజిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇసుక ర్యాంపుపై చర్యలు తీసుకోవాలి

మణుగూరు టౌన్, నవంబర్ 11: మణుగూరు మండలం అన్నారం గ్రామంలో సహకార సంఘం అక్రమంగా చట్టాలను ఉల్లంఘిస్తూ అక్రమాలకు పాల్పడుతోందని చర్యలు తీసుకోవాలని కోరుతూ.. తహసీల్దార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ చట్టాలను, ఇతర నిబంధనలను ఉల్లంగిస్తున్నారని ఆరోపించారు. సోడె రవి కుమార్, ఇర్సా రవికుమార్, గనిబోయిన ముత్తయ్య, నాగరాజు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్

కొత్తగూడెం అర్బన్, నవంబర్ 11 : గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శిగా భూక్యా శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడిగా బానోత్ వెంకట్, అధ్యక్షుడిగా కుటుంబరావును ఎన్నుకున్నారు. సోమవారం పాల్వంచ సీపీఐ కార్యాలయంలో తెలంగాణ గిరిజన సమాఖ్య జిల్లా తృతీయ మహాసభలో ఎన్నిక జరిగింది. వీరితోపాటు మరో 55మందిని జిల్లా నూతన కమిటీలో ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గ సభ్యులు బానోత్ గోవిందు, భూక్యా దస్రు, వెంకట నర్సమ్మ, రామారావు, నాగేశ్వరరావు, సతీష్, కృష్ణ, శ్రీనివాస్, గణేష్, గోవిందు, రాంచందర్, శ్రీను, నారాయణ, గౌరయ్య పాల్గొన్నారు.

'బ్రిలియంట్'లో ఆటల పోటీలు

బూర్గంపహాడ్, నవంబర్ 11: మండల పరిధిలోని సారపాక బ్రిలియంట్ విద్యాసంస్థల్లో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం ఆటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను ఈవో కందిమహేశ్, విద్యాసంస్థల చైర్మన్ బీఎన్ఆర్‌తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో బ్రిలియంట్ విద్యాసంస్థల అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సిరిగుండంలో కులగణన సర్వే చేపట్టాలి

దుమ్ముగూడెం, నవంబర్ 11: ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వేను మండల పరిధిలోని నారాయణరావుపేట పంచాయతీ వలస ఆదివాసీ గ్రామమైన సిరిగుండంలో చేపట్టాలని గ్రామ ఆదివాసీలు ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, కలెక్టర్ జితేష్ వి పాటిల్, పీవో రాహుల్, ఆర్డీవో దామోదర్‌రావును వేర్వేరుగా కలిసి వినతిపత్రాలు అందజేశారు.

లైసెన్స్ లేని వ్యాపారులపై చర్యలు

టేకులపల్లి, నవంబర్ 11: ట్రేడ్ లైసెన్స్ లేకుండా పత్తిని చిల్లర కౌంటర్లలో ఖరీదు చేస్తున్న వ్యాపారులపై చట్టపరమైన చర్యలు ఉంటాయని ఇల్లెందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు హెచ్చరించారు. స్థానిక మార్కెట్ యార్డులో సోమవారం వ్యాపారులతో ఆయన మాట్లాడుతూ.. వ్యాపారులు తప్పనిరిగా లైసెన్స్ తీసుకోవాలన్నారు. ఇల్లె